రజతోత్సవ సభకు తరలివెళ్దాం

- వరంగల్‌కు వెళ్లేందుకు సిద్ధమైన గులాబీ శ్రేణులు
- గ్రామాల్లో బీఆర్ఎస్ జెండావిష్కరణలు

బాలానగర్/రాజాపూర్, ఏప్రిల్ 26 : ఉమ్మడి బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా పండుగను నిర్వహించారు. జై తెలంగాణా.. జై కేసీఆర్.. జై కేటీఆర్.. జై లక్ష్మారెడ్డి అంటూ నినాదాలతో గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనాయకులు వాల్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, వెంకటాచారి, శ్రీనివాసరావు, శ్రీశైలంయాదవ్, నర్సింహులు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వెళ్లేందుకు వేలాదిగా పార్టీ శ్రేణులు ఉత్సాహం చూపుతున్నారన్నారు. బాలానగర్, పెద్దాయపల్లి, గుండేడు, నేరళ్లపల్లి, రాజాపూర్, మల్లెపల్లి, కుచ్చరకల్, ముదిరెడ్డిపల్లి, రాయపల్లి, ఈద్గానిపల్లి, గౌతాపూర్, కేతిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో శనివారం జెండా పండుగను నిర్వహించారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 26 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం పీయూ ప్రధాన ముఖద్వారం ఎదుట బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని 25వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా వరంగల్‌లో జరిగే పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. సభకు వెళ్లేందుకు పార్టీ అధిష్ఠానం వాహనాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. సభకు రాలేని విద్యార్థులు రేపటి సభలోని కేసీఆర్ ప్రసంగాన్ని టీవీలో వీక్షించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణుడు, గౌస్‌భాషా, నాగరాజు, అల్లుఅర్జున్, విష్ణు, మహేశ్, చెన్నయ్య పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మరికల్ మండలం నుంచి దండులా తరలివెళ్దామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య అన్నారు. శనివారం మండలంలో ఇబ్రాహీంపట్నంలో చలో వరంగల్ వాల్ పోస్టర్లను అవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూజాత, రవికుమార్, గ్రామాధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు రఘు, రవి పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఏప్రిల్ 26 : ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ధన్వాడ మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్దామని మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధీర్‌కుమార్ రావు, మండల కార్యదర్శి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ మండలం నుంచి 20 బస్సులను సభకు వెళ్లేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 7 గంటలకు ప్రతి గ్రామం నుంచి బస్సులు బయలుదేరుతాయని పేర్కొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ జెండావిష్కరణాలు

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని 27వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు శనివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ సభకు తరలివెళ్లేందుకు సిద్ధమైన వాహనాలకు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ వెంకటయ్య పార్టీ నాయకులతో కలిసి న్యూటౌన్‌లోని పార్టీ కార్యాలయంలో ఎదుట చలో వరంగల్ స్టికర్లను అంటించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు శివరాజ్, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్ ఉన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, ఏప్రిల్ 26 : గులాబీ జెండా పుట్టి నేటితో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. ఆ జెండా రంగు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధితో ప్రజల గుండెల్లో చేరగని ముద్ర వేసుకున్నది. మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్, కౌకుంట్ల, చిన్న చింతకుంట మండలాల్లోని పల్లెపల్లెన గులాబీ జెండాల అవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ప్రతి గ్రామంలో గులాబీ జెండాను అట్టహాసంగా ఆవిష్కరించాలనే సంకల్పంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జెండావిష్కరణ అనంతరం రజతోత్సవ సభకు తరలివెళ్లడానికి సిద్ధమవుతున్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో తరలిరావాలని మాజీ ఎంపీపీ సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ 25ఏండ్ల పాటు పక్షాలన నిలబడడం కేసీఆర్ పట్టుదలకు నిదర్శనమన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 27వ తేదీన అన్ని గ్రామాల్లో ఉదయం 7:30గంటలకు గ్రామ కమిటీ అధ్యక్షుడు జెండావిష్కరణ చేసుకొని భూత్పూర్ చౌరస్తాకు రావాలని తెలిపారు. భూత్పూర్ చౌరస్తాలో 8గంటలకు జెండావిష్కరణ చేసుకొని భారీ ర్యాలీతో వరంగల్‌కు బయలు దేరుతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, వెంకటయ్య, ఫసియొద్దీన్, ఆంజనేయులు, నాయకులు సత్యనారాయణ, నర్సింహారెడ్డి, సురేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ అర్బన్ : బీఆర్ఎస్ జెండావిష్కరిస్తున్న నాయకులు

బాలానగర్ : గుండేడులో జెండావిష్కరణలో నాయకులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ కన్వీనర్ గడ్డం భరత్‌బాబు

మరికల్ : ఇబ్రాహీంపట్నంలో పోస్టర్లను అవిష్కరిస్తున్న నాయకులు

భూత్పూర్ : మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్

ఫోన్ చేస్తే డబ్బులు పంపొద్దు

దేవరకద్ర, ఏప్రిల్ 26 : దేవరకద్ర ఎస్సై పేరుతో సైబర్ నేరగాళ్లు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఎస్సై నాగన్న శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుండటంతో సమాజంలో సైబర్ మోసగళ్ల నేరలు అధికమవుతున్నారు. తాజాగా నాగన్న పేరుతో సైబర్ నేరగాళ్లు సామాన్యులను మోసం చేసేందుకు దేవరకద్ర ఎస్సై పేరుతో ప్రజల నుంచి 9959833716 నెంబర్ నుంచి ఫోన్ చేసి దేవరకద్ర ఎస్సైగా కొత్తగా వచ్చనని నా పేరు శ్రీనివాసులు అన్ని చెప్పి నాపై అధికారులకు డబ్బులు అవసరమని అడుగుతున్నట్లు కొంత మందికి ఫోన్‌లు చేసి అడుగుతుండడంతో ఎస్సై నాగన్నకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్సై మాట్లాడుతూ పోలీసులు ఎవరు కూడా డబ్బులు అడగరని ఎవరైనా ఫోన్ చేస్తే డబ్బు ఇవ్వారదని సూచించారు.

గ్రామీణ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 26 : జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ ప్రాంత వేసవి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ శనివారం ప్రకటనలో తెలిపారు. మే1 నుంచి 31వ తేదీ వరకు 27 విభాగాల్లో జరిగే క్రీడా పోటీలకు గ్రామ స్థాయిలో 10, అర్బన్ ప్రాంతంలో 17 శిబిరాలు నిర్వహించగా.. 20 మంది కోచ్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, బ్యాడ్మింటన్, యోగ, క్రికెట్, చెస్, అర్చరీ, స్విమ్మింగ్ క్రీడాలు మాత్రం జిల్లా స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్నారు.

ఉగ్రవాదుల దాడికి నిరసనగా ర్యాలీ

జడ్చర్ల, ఏప్రిల్ 26 : కాశ్మీర్‌లోని పహల్గావ్‌లో పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పేర్కొంటూ బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, వివిధ సంఘాల నాయకులు నల్లబ్యాడ్జీలను ధరించి ర్యాలీ నిర్వహించారు. శనివారం నిర్వహించిన ర్యాలీ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. కాశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉగ్రవాదులు హిందూ పర్యాటకులను కాల్చి చంపడం హేయమైన చర్య అని, అలాంటి చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని తాసీల్దార్ నర్సింగరావుకు వినతిపత్రం అందజేశారు.

నిందితుడు అరెస్టు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 26 : జిల్లాలో కేంద్రంలో చోరీలకు పాల్పడుతూ బంగారు నగలు దోచుకెళ్తున్న అంతర్రాష్ట్రీయ దొంగను పోలీసుల పట్టుకున్నట్లు ఎస్పీ జానకి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహారాష్ట్ర జిల్లా సోలాపూర్ జిల్లాకు చెందిన అమూల్ రాందాసు పవార్ అలియాస్ రాందాస్ శిండే కూలీ పనులు చేస్తు ఆ డబ్బులు సరిపోక మహబూబ్‌నగర్‌లో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఆరు నెలల్లో మహబూబ్‌నగర్‌లో రాత్రి వేళల్లో 13 ఇంళ్లల్లో దొంగతనాలు చేశారు. ఇతనికి సచిన్, ఆకాశ్ బట్టు, ఆకాశ్ తదితరులతో కలిసి రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు. నిందితుడు మహేంద్ర హూందాయి విలువైన కార్లను కొనుగోలు చేసి వాటి నెంబర్ ప్లేట్లను తీసేసి దొంగతనాలు పాల్పడేవాడు. అయితే శనివారం మహబూబ్‌నగర్ జడ్చర్ల ప్రాంతాల్లో చోరీ చేసి బంగారాన్ని అమ్మడానికి ప్రయత్నిస్తుండగా మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా దివిటిపల్లి రైల్వే స్టేషన్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న రాందాసు పవార్‌ను పట్టుకున్నారు. ఇతని నుంచి బంగారపు చైన్లు, గోల్డ్ బిస్కెట్లు, బంగారపు ఉంగరాలు మొత్తం 25 తులాల 9 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. మిగతా నిందితులు పరారీలో ఉన్నారని వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకేసును చేధించిన వారిలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్పీ అభినందించారు.

భూసమస్యల పరిష్కారానికే 'భూభారతి'

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, ఏప్రిల్ 26 : భూమికి సంబంధించిన అన్ని సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా లభిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పురపాలక పరిధిలోని యూబీ గార్డెన్ ఫంక్షన్‌లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సును కలెక్టర్ విజయేందిరబోయితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టంతో రికార్డులో చిన్ని చిన్న ఇబ్బందులు, పొరపాట్లు ఉన్న, విస్తీర్ణంలో, తమ పేరుగాని వారసత్వం విషయంలో ఇబ్బందులు ఉంటే తాసీల్దార్ కార్యాలయానికి సరి చేసుకోవచ్చని ఆయన సూచించారు. అనంతరం కలెక్టర్ విజయేందిరబోయి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, అదనపు జిల్లా కలెక్టర్లు మోహన్‌రావు, శివేంద్రప్రతాప్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్‌చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, డీఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, తాసీల్దార్ ఘన్సీరాం, పాల్గొన్నారు.

ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలి

- మహబూబ్‌నగర్ ఎంపీ అరుణ

మహబూబ్‌నగర్‌కలెక్టరేట్, ఏప్రిల్ 26 : ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా యూనివర్సిటీలో పనిచేసే ఒప్పంద అధ్యాపకులందరినీ క్రమబద్ధీకరించాలని మహబూబ్‌నగర్ ఎంపీ అరుణ డిమాండ్ చేశారు. పాలమూరు యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మె దీక్ష శిబిరాన్ని శనివారం ఆమె సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, యూనివర్సిటీలో ప్రారంభం నుంచి పనిచేసిన ఒప్పంద అధ్యాపకులకు న్యాయం జరిగిన తర్వాతే మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్‌కి వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు భూమయ్య, శ్రీధర్‌రెడ్డి, ఈశ్వర్‌కుమార్, పర్వతాలు, రవికుమార్, సోమేశ్వర్, చంద్రశేఖర్, ప్రదీప్, సిలాస్, జ్ఞానేశ్వర్, శివకుమార్ సింగ్, సత్యనారాయణ, కురుమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ

నారాయణపేట, ఏప్రిల్ 26 : పేట జిల్లాకు నూతన జడ్జిగా వచ్చిన శ్రీనివాసులును శనివారం ఎస్పీ యోగేశ్‌గౌతమ్, డీఎస్పీ లింగయ్య జిల్లా కోర్టు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కేసు ట్రయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తులకు శిక్షల అమలు తీరు తదితర అంశాలపై చర్చించారు.

గట్‌రెడ్డిపల్లిలో తీవ్ర నీటి ఎద్దడి

దామరగిద్ద, ఏప్రిల్ 26 : మండంలోని గట్‌రెడ్డిపల్లిలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. ఇదే గ్రామంలో నీటి ఎద్దడి రావడం రెండు నెలల సమయంలో ఇది రెండోసారి ఇంతకు ముందు ఇలాగే నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు గ్రామ యువకులు ఎంపీడీవో సాయిలక్ష్మికి వినతిపత్రం ఇవ్వడంతో లోకుర్తి గ్రామ పంచాయత్ సిబ్బందిని పంపించి నీటి ఎద్దడి తీర్చారు. అయితే గట్‌రెడ్డిపల్లి గ్రామం లోకుర్తి గ్రామ పంచాయత్‌కు హ్యామ్‌లెట్ గ్రామం కావడంతో కార్మికులు సొంత గ్రామస్తులు లేక పోవడంతో నీటిని వదలడానికి ఆపరేటర్ లేక పోవడంతో నీటి ఇబ్బంది ఏర్పడుతుందని మా గ్రామానికి కేసీఆర్ నీరు వదలడానికి ఒక ఆపరేటర్‌ను నియమించి నీటి ఎద్దడి తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మానవ అక్రమ రవాణా రహిత జిల్లాగా పాలమూరు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 26 : మానవ అక్రమ రవాణా రహిత జిల్లాగా పాలమూరును తీర్చిదిద్దాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, వెట్టి నిర్మూలనపై జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. చిన్న పిల్లలు, మహిళలు, మానవ అక్రమ రవాణాను నియంత్రించేందుకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చైల్డ్ లేబర్, మానవ అక్రమ రవాణాపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ బడీడు పిల్లలు, బాలికలకు పుస్తెల తాడు కాదు.. పుస్తకాల తో డునివ్వాలన్నారు. ఆడ పిల్లలను చదివిద్దాం.. బాల్య వివాహాలు నిరోదిద్దాం అని పిలుపునిచ్చారు. ఎస్పీ జానకీ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ముఖ్యంగా టీనేజ్ అమ్మాయిలు ఎక్కువ శాతం జరుగుతుందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడు సమస్యలను ఎదుర్కోగలమన్నారు. అనుకున్న లక్ష్యం సాధించగలమన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు తమవంతుగా టసహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్మికశాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్, జరీనా, డీఎంహెచ్‌వో కృష్ణ, పాల్గొన్నారు.

అవగాహన సదస్సు ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి

ఘనంగా జాతీయ పశువైద్య దినోత్సవం

మరికల్, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలో జాతీయ పశువైద్య దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పశువైద్యా శాలలో డాక్టర్ మాహదేవ్ పశువులకు ప్రత్యేక చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే తీలేరు గ్రామంలో నారాయణపేట జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ ఈశ్వర్‌రెడ్డి పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలను వేశారు. కార్యక్రమంలో డాక్టర్ మహదేవ్, సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, మల్లేశ్, గోపి ఉన్నారు.

కారు బోల్తా : ఇద్దరికి గాయాలు

మూసాపేట, ఏప్రిల్ 26 : మండలంలోని జానంపేట జాతీయ రహదారిపై కారు బోల్తా పడిన ఘటనలో ఇద్దరికి గాయాలైన ఘటన చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని నందికొట్కూర్‌కు చెందిన మాధవ్ కుమారుని తో పాటు కలిసి కారులో మహబూబ్‌నగర్‌కు వెళ్తున్నారు. మార్గమధ్యలో శనివారం మూసాపేట మండలం జానంపేట జాతీయ రహదారి వద్దకు రాగానే కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్ని బోల్తా పడింది. గుర్తించిన స్థానికులు బోల్తాపడిన కారును పైకి లేపి క్షేతగాత్రులను బయటకు తీశారు. వారిని అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 26 : జిల్లాలో ఇసుక రవాణాకు టీజీఎండీసీ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవల్ స్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. మాగనూర్ మండలం అడవి సత్యారానికి చెందిన నలుగురు రైతులు, వర్కూర్‌కు చెందిన ఒక రైతు తమ పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు దరఖాస్తు చేసుకోగా ఈ అంశంపై అధికారులతో చర్చించారు. ఇసుక తరలించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూ, నీటి పారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి ఇసుక తరలింపుపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ రీచ్‌ల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగకుండా నిఘా పెట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బేన్‌షాలం, ఆర్డీవో రాంచందర్, డీఎస్పీ లింగయ్య, డీపీవో సుధాకర్, ఆర్టీవో మేఘాగాంధీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

దరఖాస్తులను భద్రపర్చాలి

మద్దూర్ (కొత్తపల్లి), ఏప్రిల్ 26 : ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులకు మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. గ్రామానికి చెందిన కొండన్న అనే దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి ఇంటి పరిస్థితి చూశారు. ఇంటి పై కప్పు బండ రాళ్లతో ఉందని హౌసింగ్ శాఖ ఏఈ నిర్ధారించగా, మిగతా వివరాలను పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అయితే ఇండ్ల పథకానికి మహిళ పేరుతోనే దరఖాస్తు చేయాల్సి ఉండేదని హౌసింగ్ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

భూభారతితో పేదలకు అన్యాయం

- ఆరు గ్యారెంటీల అడ్రస్ లేదు
- మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం

మరికల్, ఏప్రిల్ 26 : తెలంగాణ ప్రభుత్వం పోర్తు సీటీ, పార్మా సీటీల పేరుతో పేదల భూములు పెద్దలకు కట్టబెడుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ పేదలు సాగు చేస్తున్న భూములకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే పట్టలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాలో సూమారు 1,850 ఎకరాల్లో పేదలు ఆసైండ్ భూములను సాగు చేస్తున్నారని, వారికి పట్టలను అందజేసి రేవంత్‌రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. నాడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టలు ఇస్తామని హామీ ఇచ్చారని, నేడు ఆ హామీని ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టలు ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. నల్ల చట్టలతో రైతులను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. అంతకు ముందు మరికల్‌లో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు భీమ్‌రాజ్, వెంకటరాములు, నాగయ్య, గోపాల్, భూపాల్, వెంకట్‌రాములు, ఆంజనేయులు, జాన్ వెస్లీ, వెంకట్, సాగర్, వెంకటరెడ్డి, అంజిలయ్య, బాల్‌రాం, బాలప్ప, సుదర్శన్, మల్లప్ప, రాజమల్లు, గోవర్ధన్ పాల్గొన్నారు.

సమావేశంలో అభివాదం చేస్తున్న తమ్మినేని వీరభద్రం, నాయకులు

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు M.Gopal S/o M. Baven Naik, age 35 years, Occ: Business, R/o H.No.5-13, Poshammakunta Tanda, Chitlapally Village, Kodangal Mandal, Vikarabad Dist., **Applicant / Borrower,** M. Sumithra Bai W/o Gopal Naik, age 37 years, Occ: Business, R/o H.No.5-13, Poshammakunta Tanda, Chitlapally Village, Kodangal Mandal Vikarabad Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The residential house bearing house No.6-17A (assessment No.551) Dist., admeasuring 164.63 Sq.Yrds., having builtup area of 1481.68 SFT., RCC Roof, situated at Pochamma Thanda, Chitlapally GP, Kodangal Mandal, Vikarabad Dist., which is bounded as under: **East:** Main Road, **West:** Open place of Lalitha Bai, **North:** Open place of Gopal, **South:** CC Road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Byand Mahimood S/o Hasim Sab, age 37 years, Occ: Business, R/o 4-20, Byand Geri, Maddur Vil & Mandal, Narayanpet Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Open Plot No.30 admeasuring 155.55 Sq. Yrds in Sy.No.255/C1 situated at Mddur Village shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 15 Ft. wide Road, **West:** 20 Ft. wide Road, **North:** Plot No.36, **South:** Plot No.31.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

AKSHARA JUNIOR COLLEGE IIT-JEE/NEET ACADEMY
Newtown, Mahabubnagar. 9704411150, 9866127160
స్థాపించిన '3' వ సంవత్సరంలోనే JEE-Main, NEET మరియు IPEలో అద్భుత ఫలితాలు
98.78 PERCENTILE JEE MAIN 2025 CHARAN TEJA
552 720 NEET 2024 SANA FATHIMA
SENIOR BiPC: 988 సౌమ్య, 986 భార్గవి, 982, 980, 978, 973
JUNIOR BiPC: 430 శ్రావణి, 426 షాహీన్, 440, 420 స్పందన, 414 ఊర్మిళ, 414 షరీన్ ఫాతిమా
SENIOR MPC: 987 అఖిల్‌గౌడ్, 981 కౌశిక, 977, 971 విగ్నేష్, 970 శృతిశ్రీ
JUNIOR MPC: 459 కె.భరద్వాజ్, 449 వి.పవన్ చారి, 436 జె.ఓమ్ ప్రకాష్, 431 అబుబకర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

నేను ఉధారి భాస్కర్ రెడ్డి (పాత పేరు) S/o ఉద్దరి కృష్ణ రెడ్డి, H.No. 2-23, పెద్దూరు, తెల్కపల్లి మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా-509385 లో నివాసముంటున్నాను. అన్ని ప్రయోజనాల కోసం నా పేరును ఉద్దరి భాస్కర్ రెడ్డిగా మార్చుకున్నాను. నేను ఉద్దరి శైలజ W/o ఉద్దరి భాస్కర్ రెడ్డి, నా భర్త పాస్‌పోర్ట్ నెం.K5523436 లో నా పేరు ఉదారి శైలజ అని నమోదు చేయబడిందని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను. నా అసలు మరియు సరైన పేరు ఉద్దరి శైలజ W/o ఉద్దరి భాస్కర్ రెడ్డి. విస్తృత అఫిడవిట్ తేదీ 25-4-2025 జి.నిరంజన్ రెడ్డి ద్వారా నోటరీ.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777748